


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 31.07.2025 | సంపుటి : 2 | సంచిక :178 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Thursday | 31.07.2025 | volume : 2 | Issue : 178 | Pages : 8 | Cost : 2/-

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


02

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

నేడు తీర్పు వెలువరించే అవకాశం


10

## జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్

ఇద్దరు ఉగ్రవాదులు హతం



## ఏపీ లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

- సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత
- 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్

03

## రష్యాలో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
- సునామీ హెచ్చరికల జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ


04

## సునామీతో భారీగా ఎగిసిపడ్డ అలలు



- తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు
- జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

04


03

## బెట్టింగ్ యాప్‌ల కేసు

ఈడీ విచారణకు హాజరైన నటుడు ప్రకాష్‌రాజ్

## గొర్రెల పంపిణీ కుంభకోణం

హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు

03

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్


### కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

- విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలి
- విద్యుత్ సంస్థలపై రుణభారం తగ్గించాలి
- సోలార్ ప్లాంట్ల ఏర్పాటు బాధ్యత కలెక్టర్లదే
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



రాష్ట్రంలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. విద్యుత్‌శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు.

02





## సింధూ జలాల ఒప్పందం నిలిపివేత

- పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం
- రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ

06



## ట్రంప్ సుంకాల దాడి

భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

02



## మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు


జస్టిస్ యశ్వంత్‌వర్మపై సుప్రీం అసహనం

02


03

## నిండుకుండలా నాగార్జునసాగర్

26 గేట్లు ఎత్తి నీటి విడుదల


03

## శ్రీవారి టిక్కెట్ల దర్శనంలో మార్పులు

ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రం దర్శనం

## ఐదు రోజుల్లో రైతులకు ₹500 బోనస్

- రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు.


02



## యూరియా కోసం రైతుల తిప్పలు

- రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు
- సవాళ్లు కాదు.. యూరియా సరఫరా తెలుసుకోండి
- రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు

03

## వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ




- ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం
- సీఎం దృష్టికి సమస్య తీసుకెళ్తా
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు.

02

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్

- కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
- విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలి
- విద్యుత్ సంస్థలపై రుణభారం తగ్గించాలి
- సోలార్ ప్లాంట్ల ఏర్పాటు బాధ్యత కలెక్టర్లదే
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 30:** ...ంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు– చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు– చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు– విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు– ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు– చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.





## వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

- ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం
- సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, జూలై 30:** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు–ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

- రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం, జూలై 30:** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ–శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

## గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

- సమస్యలపై చిత్తశుద్ధి లేని సిఎం రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన

**హైదరాబాద్, జూలై 30:** తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను వెంటాడుతున్న సమస్యలు, విద్యార్థుల నిరసనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవిష్యత్ రోడ్డెక్కిందని సీఎం రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పు నీరు తాగుతున్నామని, పురుగుల అన్నం తింటు–న్నామని, మరుగుదొడ్లు సరిగ్గా లేక బహిర్భూమికి పంట పొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం బడిపిల్లల పాదయాత్రను కూడా బెదిరించి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి వెనక్కి తీసుకెళ్లడం కాంగ్రెస్ సర్కార్ నిర్బంధానికి నిదర్శనం. సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసింది అని నిప్పులు చెరిగారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో గురుకుల విద్యార్థులు 150 మంది కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలయిన ఘటన మరవక ముందే పుల్లూరు విద్యార్థులు రోడ్డెక్కడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. గురుకులాల్లో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పుల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

## ‘ఆపరేషన్ సిందూర్’పై చర్చ

### - పాకిస్థాన్ ప్రేలాపనలు

**పాకిస్థాన్:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’పై భారత పార్లమెంటులో చర్చ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై పాకిస్థాన్ వైఖరిని అధికార, ప్రతిపక్ష నేతలూ ఎండగట్టారు. దీనిపై పాకిస్థాన్ స్పందించింది. పహల్గాం ఉగ్రదాడి కేసులో సరైన ఆధారాలు, దర్యాప్తు లేకుండా మాట్లాడారని ఆరోపించింది. ఇరుదేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్చలకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. “పహల్గాం ఉగ్ర ఘటనపై ధ్రువీకరించదగిన ఆధారాలు, విశ్వసనీయ దర్యాప్తు లేకుండానే పాకిస్థాన్‌పై భారత్ మాటల దాడి చేసింది. నేతల ప్రకటనలు వాస్తవాలను వక్రీకరించేవిగా ఉన్నాయి. మా దేశం ‘అణ్వస్త్ర బెదిరింపుల’కు పాల్పడిందని చెప్పడం తప్పుదోవ పట్టించడమే. అదేవిధంగా సింధూ జలాల ఒప్పందం గురించి తప్పుడు వాదనలు చేశారు. ఒక బాధ్యతాయుతమైన దేశంగా.. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం, జమ్మూకశ్మీర్ వివాదం సహా అన్ని అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం అర్థవంతమైన చర్చలకు కట్టుబడి ఉన్నాం” అని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఉగ్రవాదాన్ని రూపుమాపే వరకు చర్చల ప్రసక్తే లేదని భారత్ స్పష్టం చేస్తున్నప్పటికీ.. పాకిస్థాన్ మాత్రం పాత పాటే పాడుతోంది. పహల్గాం దాడి నేపథ్యంలో దాయాదిపై భారత్ కఠిన చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతోపాటు ఆ దేశంతో ఉన్న వాణిజ్య సంబంధాలను తెగదెంపులు చేసుకుంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌తోపాటు పీవోకేలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. నాలుగురోజుల పాటు కొనసాగిన దాడుల అనంతరం దాయాది వేడుకోలుతో కాల్పుల విరమణకు అంగీకరించింది.

## సింధునదిలో పడ్డ ఆర్మీ బస్సు

**శ్రీనగర్, జూలై 30:** జమ్ము కశ్మీర్ లోని గండేర్‌బల్ జిల్లాలో కుల్లాన్ వద్ద బుధవారం ఇండో టిబెటన్ బార్డర్ కు చెందిన బస్సు అదుపు తప్పి సింధు నదిలో పడిపోయింది. ఐటీబిపి కి చెందిన జవాన్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో ఉన్న ఐటిబిపి అధికారులంతా ప్రమాదం నుంచి బయటపడ్డారని అధికారులు చెప్పారు. అయితే బస్సులో ఎందరు ఉన్నారో తెలియలేదు. గాయపడిన డ్రైవర్‌ను సమీప ఆస్పత్రికి తరలించారు.

## యూపీఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

### రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా

**న్యూఢిల్లీ, జూలై 30:** ముంబై పేలుళ్ల ఘటనను ఆర్ఎస్ఎస్‌తో కాంగ్రెస్ ముడిపెట్టడంపై కేంద్రమంత్రి నడ్డా మండిపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ, వారణాసి, ముంబై ఉగ్రదాదులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది అప్పటి ప్రభుత్వ అచేనత్వాన్ని చాటుతుందని అన్నారు. కానీ ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో కేవలం 22 నిమిషాల్లోనే పాక్‌పై ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్ ద్వారా పీఎం మోదీ ఇచ్చిన గట్టి స్పందన ఇంతవరకూ చరిత్రలోనే లేదని అన్నారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రెండోరోజైన బుధవారంనాడు రాజ్యసభలో కొనసాగిన చర్చలో నడ్డా మాట్లాడారు. ఆక్సాయ్ చిన్‌పై పార్లమెంటులో అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా నడ్డా తప్పుపట్టారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను విడగొట్టిన ఇందిరాగాంధీకి మనం కృతజ్ఞతలు చెబుతున్నామని, కానీ సిమ్లా ఎగ్రిమెంట్‌తో 15,000 చదరపు కిలోమీటర్ల భూమిని పాక్‌కు కట్టబెట్టారని విమర్శించారు. అసలు విషయం ఇలా ఉంటే పాకిస్థాన్‌కు కేంద్రం లొంగిపోయిందంటూ తమను విమర్శించడం విడ్డూరమన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశర చేయడం ఎంతో ముఖ్యమని నడ్డా పేర్కొన్నారు. 2005 ఢిల్లీ వరుస బాంబు పేలుళ్లు, 2006 వారణాసి ఉగ్రదాడి, 2006 ముంబై లోకల్ రైళ్లలో బాంబు పేలుళ జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇండియా–పాకిస్థాన్ మధ్య టెర్రర్ ట్రేడ్–టూరిజం కొనసాగాయని తప్పుపట్టారు. 2008లో అంత పెద్ద దాడి జరిగేతే ఆవిషయాన్ని కనీసం 2009 ఎస్‌సీఓ సదస్సులో ప్రస్తావించ లేకపోయారని అన్నారు. రక్తం–నీరు కలిసి ప్రవహించవని జైశంకర్, అణ్వస్త్రాల పేరుతో భారత్‌ను బెదిరించలేరని, ఉగ్రవాదానికి పాల్పడేవారికి– దానికి మద్దతిచ్చేవారికి తేడా ఏమీ లేదని ప్రధానమంత్రి మోదీ చాలా స్పష్టంగా పాక్‌కు వార్నింగ్ ఇచ్చారని నడ్డా తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లో 370వ అధికరణ తర్వాత స్థానిక ఉగ్రవాదానికి తెరపడిందని నడ్డా తెలిపారు. 2010–14 మధ్య రాళ్లు రువ్వుడు ఘటనలు 2,654 చోటు–టేసుకున్నాయని చెప్పారు. అయితే గత మూడేళ్లుగా అలాంటి ఘటనలేవీ చోటు–చేసుకోలేదని అన్నారు. గత మూడేళ్లలో కశ్మీర్ లోయ మూతపడిన దాఖలాలు లేవని, ఇదంతా 370వ అధికరణ రద్దు ఫలితమేనని వివరించారు. ఉరీ సర్జికల్ దాడులపై మాట్లాడుతూ, ఉరీ దాడులకు పాల్పడ్డ వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని ప్రకటించడం, కేవలం మూడు రోజుల్లో సర్జికల్ దాడులు విజయవంతంగా నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.

## హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

### ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన ధర

**హైదరాబాద్, జూలై 30:** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గే–టె–డ్ కమ్యూనిటీల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

### నేడు తీర్పు వెలువరించే అవకాశం

**న్యూఢిల్లీ, జూలై 30:** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

### నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం

**శ్రీహరికోట, జూలై 30:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ’ నిస్సార్ ’ శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్ఎల్వి –ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్–ఎల్వీ–ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్ఎల్వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.

## ఈడీ అదుపులో మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

### సోదాల్లో భారీగా నగదు పట్టివేత

**హైదరాబాద్, జూలై 30:** మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశు సంవర్థక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు– తేల్చారు. రూ. 700 కోట్లు స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు. మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు– పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు–చేసుకున్నట్లు– అవినీతి నిరోధక శా తన దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు– ఆధారాలు లభించాయి. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు– రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు– ఏసీబీ దర్యాప్తులో తేలింది.

## మహిళల పేదరిక నిర్మూలనకు కృషి

### సెర్ప్ ద్వారా పలు కార్యక్రమాలు అమలు : మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూలై 30:** మహిళల పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని మంత్రి సీతక్క అన్నారు. మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి రుణ సదు–పాయం కల్పించామని, వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి రూ.10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల రుణ బీమా కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదని, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ– సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అదనపు డిజి మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు మానవ అక్రమ రవాణాపై పోరాడుతున్న ప్రముఖులను మంత్రి సన్మానించారు.

## రాజ్యసభలో విపక్షం వాకౌట్

**న్యూఢిల్లీ, జూలై 30:** ఆపరేషన్ సిందూర్‌పై జరుగుతున్న చర్చల్లో హోంమంత్రి సమాధానం ఇవ్వడాన్ని విపక్షాలు తప్పు పట్టాయి. అయితే ప్రధానమంత్రి పార్లమెంటుకు హాజరై కూడా రాజ్యసభకు ముఖం చాటేశారంటూ విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ప్రధాని సభకు హాజరై మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. నిరసనగా తిరిగి అమిత్‌షా ప్రసంగం కొనసాగించడానికి ముందు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో విపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.



## ట్రంప్ సుంకాల దాడి

### భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

**వాషింగ్టన్, జూలై 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు–న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని ’ట్రూత్ సోషల్’ వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- గోల్కొండ కోటలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, జూలై 30 :** పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకో వాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుక లకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ

### పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ



**హైదరాబాద్, జూలై 30 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధ వారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యా చరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నర పాటు సుదీర్ఘంగా చర్చిం చారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందిం చారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## జడ్చర్ల బైపాస్‌కు గడ్కరీ ఓకే

**మహబూబ్ నగర్, జూలై 30 :** జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపి డికె అరుణ కలిశారు. ఎంపి డికె అరుణతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు ఆవశ్యకతను కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు, ఎంపి వివరించారు. జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డిపిఆర్‌ను స్టడీ చేసిన అనంతరం బడ్జెట్ లో రోడ్డుకు నిధులు కేటాయిస్తామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.



## నిండుకుండలా నాగార్జునసాగర్

### 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

**నాగార్జునసాగర్, జూలై 30 :** నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దోబూచులాట

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వినోద్



**హైదరాబాద్, జూలై 30 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఈ విషయంలో రెండు పార్టీలు ఇంకా మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పెటొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోదీ చేయరు, అన్నట్లు- కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

## ఓటీటీల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

- ఇప్పటి వరకు 43 ఓటీటీ వేదికలను బ్లాక్ చేసాం
- లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**న్యూఢిల్లీ, జూలై 30 :** ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటి వరకు 43 ఓటీటీ వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నా రు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్లు- తెలిపారు. ఓటీటీ యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిన మంత్రి.. ఇది ఐటీ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రించేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.



## బెట్టింగ్ యాప్‌ల కేసు

### ఈడీ విచారణకు హాజరైన నటుడు ప్రకాష్‌రాజ్

**హైదరాబాద్, జూలై 30 :** బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్లు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

## యూరియా కోసం రైతుల తిప్పలు

- రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు
- సవాళ్లు కాదు.. యూరియా సరఫరా తెలుసుకోండి
- రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు



**హైదరాబాద్, జూలై 30 :** వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.



## శ్రీవాణి టిక్కెట్ల దర్శనంలో మార్పులు

### ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రం దర్శనం

**తిరుమల, జూలై 30 :** శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తితిదే స్వల్ప మార్పులు చేసింది. ఇక టిక్కెట్ పొందిన రోజే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేసింది. ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి తితిదే వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటు-ంది. నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తితిదే అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు-, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు- పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

## ఏపీ లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

- సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత
- 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్



**హైదరాబాద్, జూలై 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్టపెటెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. హైదరాబాద్‌లో సిట్ అధికారులు ూదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

### మొత్తం 70 గేట్లను ఎత్తిన అధికారులు

**విజయవాడ, జూలై 30 :** కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో.. మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు.. అందులో 15 గేట్లను 2 అడుగుల మేర, మిగతా 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి నీటిని వదులుతున్నారు.. బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులకు చేరగా.. ప్రమత్తమైన అధికారులు.. బ్యారేజీ కెపాసిటీ 3.07 టీఎంసీలు దాటకుండా జాగ్రత్త పడుతున్నారు.. సముద్రంలోకి 60,875 క్యూసెక్కుల నీరు వెళ్తుండగా.. కృష్ణా తూర్పు కాలువకు 10,207 క్యూసె క్కులు, కృష్ణా పశ్చిమ కాలువకు 5527 క్యూసెక్కుల నీరు.. గుంటూరు ఛానెల్‌కు 200 క్యూసెక్కుల నీరు.. ఇలా మొత్తం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 72,909 క్యూసెక్కులుగా ఉంది.. అంటే.. ఇన్‌ఫ్లోలో రూపంలో వస్తున్న నీటిని మొత్తం.. అదే తరహాలో బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

## గొర్రెల పంపిణీ కుంభకోణం

### హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు

**హైదరాబాద్:** గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్థక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కై నిధులు స్వాహా చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది.

## సంపాదకీయం

# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే!



ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది.

అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

- బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేనన్నున్న లక్ష్యం
- పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర



**రంగారెడ్డి, జూలై 30 :** బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరో వైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మినాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మినాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మినాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరే షన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు . ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మినాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రష్యాలో భారీ భూకంపం



**మాస్కో, జూలై 30 : రష్యాలో** భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైన ది. రష్యా తీరంలోని కమ్చుట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామి హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిప్పీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామి హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామి తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్‌స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్‌స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటు చేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది.



## సునామీతో భారీగా ఎగిసిపడ్డ అలలు

- తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు
- జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

**మాస్కో, జూలై 30 :** సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామి అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామి జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయిచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామి అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామి హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామికి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్ల పాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

# ఎయిరిండియాలో 100 ఉల్లంఘనలు : డీజీసీఏ



**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న అతిపెద్ద విమాన ప్రమాదం తర్వాత ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా పెను సవాళ్లను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత విమానయాన సంస్థపై విచారణ జరిపిన జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక విషయాలు వెల్లడించింది. ఎయిరిండియా సంస్థలో 100 ఉల్లంఘనలు చోటు చేసుకున్నట్లు గుర్తించామని పేర్కొంది. అందులో 7 ఉల్లంఘనలు లెవెల్-1కి సంబంధించినవని.. వీటివల్ల తీవ్ర ముప్పు పొంచి ఉండడంతో వెంటనే వాటిని సరిచూసుకోవాలని ఎయిరిండియాకు సూచించింది. సురక్షితమైన విమానయాన కార్యకలాపాలను నిర్ధరించడానికి తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నారనే విషయంపై వివరణాత్మక నివేదికను సమర్పించడానికి ఎయిరిండియాకు జులై 30 వరకు గడువు ఇస్తున్నట్లు డీజీసీఏ పేర్కొంది. ఆగస్టు 23 నాటికి 44 ఇతర ఉల్లంఘనలను పరిష్కరించాలని సూచించింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త మార్పులకు అనువుగా బోయింగ్ 787, 777 పైలట్లకు శిక్షణను ఇవ్వట్లేదని గుర్తించినట్లు తెలిపింది. ఇటీవల ఎయిరిండియాలో నమోదైన అత్యంత తీవ్రమైన ఉల్లంఘనల్లో మిలన్ నుంచి దిల్లీకి వెళ్లే ఎయిరిండియా బోయింగ్ 787 విమానం నిబంధనలను ఉల్లంఘించి 2 గంటల 18 నిమిషాలు ఆలస్యం చేసిందని పేర్కొంది. ఇది లెవెల్-1 ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. అంతేకాకుండా సీ కేటగిరీ విమానాశ్రయాలకు సరైన రూట్ అసెస్‌మెంట్‌లను నిర్వహించడంలో ఎయిరిండియా విఫలమైందని వెల్లడించింది.

### నేడు నింగిలోకి జీఎస్ఎల్‌వీ-ఎఫ్16

డీజీసీఏ గుర్తించిన అదనపు భద్రతా లోపాలలో విమానాల తలుపులు, పరికరాల తనిఖీలలో అసమానతలు, శిక్షణ డాక్యుమెంటేషన్‌లో ఖాళీలు, ఎయిరిండియా ఎయిర్‌బస్ ఎ320, ఎ350 విమానాలకు చీఫ్ పైలట్లు లేకపోవడం వంటివి ఉన్నట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం తర్వాత భారత్‌లోని అన్ని బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్‌లకు సంబంధించి 787, 737 విమానాల్లో ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయాలని డీజీసీఏ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు వ్యవస్థాగత లోపాలను ఎత్తిచూపుతూ.. ఎయిరిండియాకు నాలుగు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కాగా 2022 జనవరిలో ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను టాటా గ్రూప్ తిరిగి తన చేతుల్లోకి తీసుకున్నప్పటి నుంచి విమానయాన సంస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. ఎయిరిండియా విమాన సర్వీసులు తరచూ ఆలస్యం అవుతున్నాయని, సాంకేతిక లోపాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.

## స్టేషన్ లేదా రైలులో ఏదైనా సమస్యా?

# ఇలా ఫిర్యాదు చేయండి



**న్యూఢిల్లీ :** రైల్వే స్టేషన్లు, రైళ్లలో ఫుడ్ బాలేదనో, ఫ్యాన్‌లు తిరగడం లేదనో, టాయిలెట్లు సరిగా లేవనో.. ఇలా తమకు ఎదురైన అసౌకర్యాలకు చింతిస్తుంటారు ప్రయాణికులు. ఆయా సమస్యలపై తరచూ ఆందోళనకు గురవుతూ ఎవరికి ఫిర్యాదు చేయాలో, ఎలా చేయాలో తెలియక సతమతమవుతుంటారు. చివరకు తమ పనుల బిజీలో పడి ఆ విషయాన్నే వదిలేస్తుంటారు. కానీ, ప్రయాణికులు తమకు ఎదురైన ఎలాంటి అసౌకర్యం పైనైనా వెంటనే ఫిర్యాదు చేసేందుకు ఓ ప్రత్యేక వేదిక ఉంది. అదే రైల్ మదద్. ఇంతకీ, ఈ పోర్టల్/యాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయాలి? దీని ప్రత్యేకతలేంటో చూద్దాం!

### ఎలా ఫిర్యాదు చేయాలి?

ప్రయాణికులు తమకు ఎదురైన ఎలాంటి సమస్య గురించైనా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకోసం రైల్ మదద్ యాప్, వెబ్‌సైట్ https//railmadad.indian railways.gov.in, రైల్‌వన్ యాప్ అందుబాటులో ఉన్నాయి. లేదంటే మదద్ హెల్ప్‌లైన్ 139కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. మదద్ - మీ ఫిర్యాదును రాసి 139 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపొచ్చు. ఈ సేవలు 24ఐ7 అందుబాటులో ఉంటాయి. ఫిర్యాదు చేసేటప్పుడు మీ పీఎన్ఆర్ నంబర్, మీ వ్యక్తిగత ఫోన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. రైళ్ల ప్రయాణానికి సంబంధించిన ఫిర్యాదులన్నింటికీ ఇదొక్కటే వేదిక. మీ ఫిర్యాదులకు సంబంధించిన ఫొటోలను సైతం అప్‌లోడ్ చేయొచ్చు. మీ ఫిర్యాదులను ట్రాక్ చేసే సదుపాయమూ ఇందులో ఉంది. సంబంధిత ఫిర్యాదుపై తీసుకున్న చర్యను మీకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. మీ అభిప్రాయాలు, ఏవైనా సూచనలను సైతం దీంట్లో మీరు పంచుకోవచ్చు.

### పరిష్కారం ఇలా!

రైళ్లలో ప్రయాణించేటప్పుడు ఎదురైన సమస్యలపై మీరు ఫిర్యాదు చేసిన వెంటనే ఆర్‌పీఎఫ్, ఎలక్ట్రికల్, హౌస్‌కీపింగ్.. ఇలా ఆ ఫిర్యాదు ఏ విభాగానికి చెందినదో ఆ విభాగానికి ఎస్సెమ్మెస్ ద్వారా అలర్ట్ వెళ్తుంది. సంబంధిత రైలు టీటీఈకీ ఫిర్యాదు అందుతుంది. ఇదే ఫిర్యాదు డివిజన్ కంట్రోల్ సెల్‌కు సైతం వెళుతుంది. అక్కడి సిబ్బంది రైలులోని ఆన్‌బోర్డ్ సిబ్బందితో సమన్వయం చేస్తూ ఫిర్యాదు పరిష్కారానికి కృషి చేస్తారు. మీరు చేసిన ఫిర్యాదుకు గానూ RRN నంబర్ మీకు అందుతుంది. దానిద్వారా మీ ఫిర్యాదు స్టేటస్‌ని తెలుసుకోవచ్చు.

## స్టూడెంట్‌కు అసభ్య వీడియో కాల్

### మహిళా టీచర్ అరెస్టు


**ముంబయి:** స్టూడెంట్‌తో అసభ్యంగా ప్రవర్తించిన ఓ మహిళా టీచర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన నవీ ముంబయిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 35 ఏళ్ల మహిళా టీచర్.. పాఠశాలలోని ఓ మైనర్ విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించింది. ఇన్‌స్టా సహా ఇతర సోషల్‌మీడియా అకౌంట్ల ద్వారా అసభ్యకర సందేశాలు పంపేది. చివరికి సెమీ న్యూడ్ కాల్స్ కూడా చేసేది. దీంతో ఈ విషయాన్ని బాలుడు తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాడు. వారు పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఆ టీచర్ ప్రవర్తన తమ కుమారుడి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపించినట్లు తలిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఈ టీచర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆమె ఇతర విద్యార్థులతో కూడా ఇలాగే ప్రవర్తించిందా అనే విషయంపై దర్యాప్తు చేపట్టారు. టీచర్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆమె సోషల్‌మీడియా ఖాతాలను పరిశీలిస్తున్నారు. ఇటీవల ముంబయిలోని ఓ ప్రముఖ పాఠశాలలో ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. 11వ తరగతి చదువుతున్న విద్యార్థిపై ఓ మహిళా టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడింది. విద్యార్థిని పలు ఫైవ్‌స్టార్ హోటళ్లకు తీసుకెళ్లి లైంగిక దాడి చేసింది. దీంతో ఆమెను పోక్సో చట్టం కింద పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.



# ఒక్కసారి కూడా అడుగు పెట్టలేదు

## విక్రయానికి బిల్‌గేట్స్ విలాస నౌక

**యూరప్ :** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు చెందిన విలాసవంతమైన నౌకను విక్రయించనున్నారు. ఈ విలాస నౌకను యూరప్‌లోని మొనాకోలో సెప్టెంబర్ 24-27 తేదీలలో నిర్వహించనున్న మొనాకో యాట్ షోలో విక్రయానికి ఉంచినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. లిక్విడ్ హైడ్రోజన్‌తో నడిచే ఈ నౌకను 645 మిలియన్ డాలర్ల (రూ.5,629కోట్లు)కు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నౌకను రూపొందించడానికి నెదర్లాండ్స్‌కు చెందిన ఫెడ్‌షిప్ సంస్థ ఐదేళ్లు శ్రమించింది. 390 అడుగుల పొడవైన ఈ లగ్జరీ నౌకలో ఏడు డెక్‌లు, బాస్కెట్‌బాల్ కోర్టు, సినిమా థియేటర్, పలు హాట్ టబ్‌లు, ఒక ప్రైవేట్ ఆస్పత్రి, నాలుగు అంతస్థుల భవంతి, పలు కార్యాలయాలు, లగ్జరీ స్లైడింగ్ బాల్కనీలు, అనేక అతిథి క్యాబిన్లు, లైబ్రరీలు, విశాలమైన టెర్రస్ వంటి విలాసవంతమైన సదుపాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ దానిని కొనుగోలు చేసినప్పటినుంచి ఇప్పటివరకు బిల్‌గేట్స్ ఆ నౌకలో ఒక్కసారి కూడా అడుగుపెట్టలేదని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ నౌకను వేలంలో గ్రీన్ ఫర్ లైఫ్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ సీఈఓ, కెనడియన్ మిలియనీర్ పాట్రిక్ డోవిగి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి. ఫోర్బ్స్ 2025 ప్రపంచ బిలియనీర్ ఇన్‌డెక్స్ ప్రకా రం.. బిల్‌గేట్స్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతుల్లో 13వ స్థానంలో ఉన్నారు. ఆయన నికర సంపద విలువ సుమారు 102.2 బిలియన్ డాలర్లు.



# సునామీ ముప్పులో మరిన్ని దేశాలు

**రష్యా :** రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. అయితే, వీటితో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. ఆ జాబితాను అమెరికా సునామీ వార్నింగ్ సిస్టమ్ విడుదల చేసింది.

- 3 మీటర్ల కంటే ఎత్తయిన అలలు ఎగసిపడే అవకాశం ఉన్న దేశాల్లో ఈక్వెడార్, రష్యా, వాయువ్య హవాయి దీవులున్నాయి.
- 1 నుంచి 3 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడే ముప్పు ఉన్న ప్రాంతాల్లో చిలీ, కోస్టారికా, ఫ్రెంచ్ పాలినేషియా, గువామ్, హవాయి, జపాన్, జార్విస్ ఐలాండ్, జాన్‌స్టన్ అటోల్, కిరిబాటి, మిడ్‌వే ఐలాండ్, పాల్మిరా ఐలాండ్, పెరూ, సమోవా, సోలోమన్ దీవులు ఉన్నాయి.
- 0.3 నుంచి 1 మీటరు ఎత్తు వరకు అలలు వచ్చే అవకాశం ఉన్న జాబితాలో అంటార్కిటికా, ఆస్ట్రేలియా, చుక్, కొలంబియా, కుక్ దీవులు, ఎల్ సాల్వడార్, ఫిజీ, గ్వాటెమాలా, ఇండోనేషియా, మెక్సికో, న్యూజిలాండ్, నికరాగ్వా, పనామా, పపువా న్యూగినీ, ఫిలిప్పీన్స్, తైవాన్ తదితర దేశాలున్నాయి.
- 0.3 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో అలలు వచ్చే ముప్పు ఉన్న జాబితాలో బ్రూనై, చైనా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, మలేసియా, వియత్నాం దేశాలు ఉన్నాయి.
- ఇప్పటికే అమెరికాలోని పశ్చిమ తీర రాష్ట్రాలతో పాటు న్యూజిలాండ్‌లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తీర ప్రాంతాలకు వెళ్లొద్దని సూచించారు.



# భారత్‌కు సునామీ ముప్పు లేదు : ఇన్‌కాయిస్

**న్యూఢిల్లీ :** రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. భూకంపం ప్రభావంతో రష్యా, జపాన్ తీరప్రాంతాలను సునామీ తాకింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) పేర్కొంది. ఇన్‌కాయిస్ ఈమేరకు ఎక్స్‌లో పోస్టు చేసింది. 'కామ్చాట్స్కీ తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు' అని రాసుకొచ్చింది. 8.8 తీవ్రతతో రష్యా తీరప్రాంతమైన పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్స్కీలో భారీ భూకంపం వచ్చింది. అనంతరం రష్యాలోని కురిల్ దీవులు, జపాన్‌లోని హక్కైడో దీవులను సునామీ తాకింది. అలలు పెద్దఎత్తున ఎగిసిపడుతున్నాయి. ఈక్రమంలో అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ఎక్స్‌లో తెలిపింది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారులు జారీ చేసే అలర్ట్‌లను తెలుసుకుంటూ వాటిని పాటించాలని తెలిపింది. సునామీ హెచ్చరిక జారీ అయితే ఎత్తైన ప్రాంతాలకు తరలిపోవాలని పేర్కొంది. ఈసందర్భంగా కాన్సులేట్ హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా జారీ చేసింది.

# రహస్య టన్నెల్‌ను మూసేశారు

## పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టారు

**పహల్గాం :** పహల్గాం ఉగ్ర దాడి ముష్కరులను 'ఆపరేషన్ మహాదేవ్' ద్వారా హతమార్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మంగళవారం లోక్‌సభలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా ఈవిషయాన్ని ఆయన ధ్రువీకరించారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు చివరిసారిగా ఎం-9, రెండు ఏకే 47 తుపాకులు ఉపయోగించారు. ఆ తర్వాత మూడు నెలల పాటు ఉగ్రవాదులు సులేమాన్, అఫ్గానీ, జిబ్రాన్ ఎవరికంటా పడకుండా దాక్కున్నారు. అయితే.. పాకిస్థాన్ జాతీయులైన వీరు తిరిగి తమ దేశానికి వెళ్లలేకపోయారు. భద్రతా దళాల వ్యూహం కారణంగా వారు తప్పించుకోలేకపోయారు. పహల్గాం దాడి అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఉన్నతాధికారులు కశ్మీర్‌కు వెళ్లిన సమయంలోనే ఈ వ్యూహాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ముష్కరులు తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లకుండా చూడాలని అమిత్ షా భద్రతా బలగాలకు స్పష్టంచేసినట్లు సమాచారం. ఉగ్రవాదులు విని యోగించిన 8 కి.మీ. మార్గాన్ని భద్రతా బలగాలు గుర్తించి.. ఆ ప్రాంతంలో సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. ముష్కరులు చొరబాటుకు ఉపయోగించిన ఓ రహస్య టన్నెల్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ సొరంగాలను వరదలతో ముం చెత్తించారు. దీంతో ఉగ్రవాదులు తప్పించుకునే మార్గం లేకుండా పోయింది. ఆ తర్వాత దళాలు ముష్కరులు ఉన్న ప్రాంతాన్ని ట్రాక్ చేసి.. వారిని మట్టుబెట్టాయి. ఇక 'ఆపరేషన్ మహాదేవ్'లో



చనిపోయింది పహల్గాంలో దాడికి పాల్పడిన వారా? కాదా? అనే విషయాన్ని నిర్ధరించుకున్న తర్వాతే పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. "ముగ్గురు ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఒక ఎం-9, రెండు ఏకే-47 తుపాకులను సోమవారం రాత్రి ప్రత్యేక విమానంలో శ్రీనగర్ నుంచి చండీగఢ్ పంపాం. అక్కడి కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించాం. ఆ తుపాకుల నుంచి తూటాలు ప్రయోగాత్మకంగా నిపుణులు పేల్చి చూశారు. అనంతరం ఖాళీ తూటాలను.. పహల్గాం వద్ద లభ్యమైన వాటితో పోల్చి చూశారు. పహల్గాం ఊచకోతలో వాడింది ఈ తుపాకులేనని మంగళవారం తెల్లవారుజామున 4.46 గంటలకు ఆరుగురు ఫోరెన్సిక్ నిపుణులు వీడియోకాల్ ద్వారా నాకు తెలియజేశారు" అని అమిత్ షా పేర్కొన్నారు.

# జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్..

## ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఎదురుకాల్పుల్లో మృతిచెంది న వారిని లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. పూంచ్ ప్రాంతంలో ఈ ఉదయం అనుమానా స్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్లు భద్రతా బలగాలు పేర్కొన్నాయి. "పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతం లో కంచె వెంబడి ఇద్దరు వ్యక్తుల అనుమానిత కదలికలను దళాలు గుర్తించాయి. ఆ వెంటనే కాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది" అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టినట్లు జమ్మూకశ్మీర్ డీజీపీ నలీన్ ప్రభాత్ ధ్రువీకరించారు. ఆపరేషన్ మహాదేవ్ ద్వారా పహల్గాం ఊచకోతలో పాల్గొన్న ముష్కరులను హతమార్చామని కేంద్ర హోంమం



త్రి అమిత్‌షా నిన్న లోక్‌లోభలో ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా ప్రకటించారు. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో సైన్యానికి చెందిన ఎలైట్ పారాకమాండోలు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పహల్గాం ఉగ్ర దాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్ అలియాస్ ఆసిఫ్‌తోపాటు అతడి ఇద్దరు అనుచరులు హతమయ్యారు.

# అప్పటి వరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత

## రాజ్యసభలో జైశంకర్

**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్ర దాడికి ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులిచ్చిన భారత్.. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేసి పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని వదిలి పెట్టేవరకు ఆ నిలిపివేత కొసాగుతుందని బుధవారం రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టంచేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మరోసారి తేల్చిచెప్పారు. ఈ ఒప్పందం కుదుర్చుకొన్న సమయంలో అధికారంలో ఉన్నవారు భారత రైతుల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని దుయ్యబట్టారు. అలాగే గత కాంగ్రెస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలను తప్పుపట్టారు. "60 ఏళ్లపాటు మాజీ ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దలేమని చెప్తూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చూపించింది. అందుకు ఉదాహరణలే.. ఆర్టికల్ 370 రద్దు. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం" అని వెల్లడించారు. అలాగే పహల్గాం దాడికి కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను తన నివేదికలో ఐరాస తొలిసారి ప్రస్తావించిందని జైశంకర్ వెల్లడించారు. 1960ల్లో భారత్, పాక్‌ల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాంతో సింధూ నదితో పాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్



ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపై ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..! అయితే ఏ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్నైనా రద్దు చేసుకొనే హక్కు భారత్‌కు ఉంటుంది. అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన వియన్నా ఒప్పందంపై భారత్ సంతకం చేయలేదు. కాబట్టి పాక్ ఏ కోర్టుకు వెళ్లినా, అంతర్జాతీయ సంస్థకు వెళ్లినా వారు ఎటువంటి తీర్పు ఇచ్చినా అది భారత్‌కు వర్తించదు.

## భూప్రకంపనలు ఆపరేషన్ థియేటర్‌ను వణికించినా

# సర్జరీని పూర్తి చేశారు

**మాస్కో:** రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైన ఈ భూకంపం రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పాన్ని అతలాకుతలం చేసింది. బలమైన ప్రకం పనలు ఆ ప్రాంతాన్ని కుదిపేశాయి. భవనాలు ఊగిపోయా యి. ఇందుకు సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడి యాలో దర్శనమిస్తున్నాయి. శక్తిమంతమైన భూప్రకంపన లు సంభవించిన సమయంలో కామ్చాట్కా ప్రాంతంలోని ఓ ఆస్పత్రి దృశ్యాలను రష్యన్ న్యూస్ నెట్‌వర్క్ ఆర్టీ షేర్ చేసింది. ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీ జరుగుతున్న సమయంలో భూ కంపం సంభవించింది. ప్రకంపనల ధాటికి ఆ భవనం మొత్తం ఊగిపోయింది. అయితే.. వైద్యులు ఏ మాత్రం భయప డకుం డా.. ప్రశాంతంగా ఉండి ఆ సర్జరీని పూర్తి చేయడం గమనా ర్హం. ఆపరేషన్ థియేటర్‌లోని స్ట్రెచర్‌ను ఊగకుండా సిబ్బంది గట్టిగా పట్టుకోగా.. వైద్యులు సర్జరీని కొనసాగించా రు. ఇందు కు సంబంధించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. వైద్యుల నిబద్ధతను మెచ్చుకుంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. ఇక ఆ సర్జరీ విజయవంతంగా జరిగిందని.. రోగి కోలుకుం టున్నారని రష్యన్ ఆరోగ్య శాఖ ప్రకటించినట్లు ఆర్టీ న్యూస్ ఛానల్ వెల్లడించింది.



**సునామీ ఎఫెక్ట్.. తీరానికి కొట్టుకొచ్చిన భారీ తిమింగలాలు..!**

భూకంప కేంద్రం సమీపంలోని కామ్చాట్కా ద్వీపకల్పంలోని ఓడరేవులు పూర్తిగా దెబ్బతిన్నాయి. సునామీ అలల కారణంగా ఆ ప్రాంతంలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో సముద్ర జలాలు ముందుకు వచ్చాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

## ఆ 2వేలమందికోసం కోర్టు చాలదు..

# స్టేడియం కావాలి

## తమిళనాడు ప్రభుత్వంపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** మాజీమంత్రి సెంథిల్ బాలాజీ కేసు విషయంలో తమిళనాడు ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి భారీగా సొమ్ము వసూలు చేశారని బాలాజీపై అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసుపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మాజీమంత్రి సెంథిల్ బాలాజీ కేసు విచారణను తమిళనాడు ప్రభుత్వం కావాలని ఆలస్యం చేస్తున్నట్లు కనిపిస్తోందని ఇప్పటికే ఈ కేసు విచారణలో భాగంగా సుప్రీం



ఆగ్రహం వ్యక్తంచేసింది. ప్రభుత్వం కేసును మూసివేయడానికి ప్రయత్నిస్తే న్యాయశాఖ అడ్డుకుందని తాజాగా మందలించింది. "ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులు ఉన్నారు. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమో. అలాగే ఆ నిందితులందరికీ ఈ కోర్టు గది సరిపోదు.. ఒక క్రికెట్ స్టేడియం కావాలి" అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరిట కొందరి నుంచి లంచాలు తీసుకున్నారంటూ ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన డీఎంకేలో చేరి మంత్రి అయ్యారు. పాతకేసులో సెంథిల్ బాలాజీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) 2023లో అరెస్టు చేసింది. ఏడాదికిపైగా జైల్లో ఉన్న ఆయన గతేడాది బెయిల్‌పై బయటికొచ్చారు. ఆయనను స్టాలిన్ సర్కారు వెంటనే మళ్లీ మంత్రిని చేసింది. ఈ కేసులో సుప్రీంకోర్టుకు చేరడంతో సెంథిల్‌బాలాజీ తన పదవికి రాజీనామా చేసిన సంగతి విదితమే. నిన్నటి విచారణలో.."నాడు ఉద్యోగాల కోసం డబ్బులు ముట్టజెప్పిన 2 వేల మంది నుంచి 2,500 మంది బాధితులను.. లంచాలిచ్చిన వారంటూ రెండు కేసుల్లో నిందితులుగా చేర్చడానికి కారణమేమిటి? వారందరినీ విచారించడం ఎప్పటికి పూర్తవుతుంది?" అని మందలించిన సంగతి తెలిసిందే.



# మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు

## జస్టిస్ యశ్వంత్‌వర్మపై సుప్రీం అసహనం

**న్యూఢిల్లీ :** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీం లో విచారణ జరిగింది. ఈసందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వర్మ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ.. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగవిరుద్ధమన్నారు. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ.. 'మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు. రాజ్యాంగవిరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారు. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా' అని అసహనం వ్యక్తంచేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు దానిపై చర్య తీసుకునే హక్కు భారత ప్రధాన ఉంటుందని జస్టిస్ దత్తా ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. ఇక, ఈ పిటిషన్‌కు సంబంధించిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం రిజర్వ్ చేసింది. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలు ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించారు. ఆయన తిరస్కరించడంతో.. అభిశంసనకు సిఫారసు చేశారు. జస్టిస్ వర్మ అభిశంసనకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.



## బెంగళూరులో అల్‌ఖైదా టెర్రర్

# మాడ్యుల్ మాస్టర్ మైండ్ అరెస్టు

**బెంగళూరు :** అల్‌ఖైదా టెర్రర్ మాడ్యుల్ మాస్టర్‌మైండ్‌ను గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద మాడ్యూల్ వెనక కీలక కుట్రదారు 30 ఏళ్ల షామా పర్వీన్‌ను కర్ణాటకలోని బెంగళూరులో అరెస్టు చేసినట్లు తెలిపారు. దేశంలో ఉగ్రవాదులకు మద్దతిస్తున్నవారిని గుర్తించడానికి అధికారులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగానే ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కర్ణాటక నుంచి ఆమె ఉగ్రవాదులకు సహాయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. జులై 23న ఈ మాడ్యుల్‌తో సంబంధమున్న మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీ, మహమ్మద్ ఫైక్ అనే నలుగురు ఉగ్ర అనుమానితులను గుజరాత్, దిల్లీ, నోయిడాలో అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాలోని ఓ రహస్య, ఆటో డిలీటెడ్ యాప్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారని.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ గ్రూప్ సభ్యులు ఉన్నారని తెలిపారు. వారందరికీ షామా పర్వీన్ నాయకత్వం వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్ర దాడులు అమలుచేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించామన్నారు. అల్‌ఖైదా, ఇతర ఉగ్రవాద సంస్థలకు చెందిన స్లీపర్‌సెల్ విభాగంతో, విదేశాలలోని ఉగ్ర సంస్థలతో వీరికి సంబంధాలు ఉన్నాయని.. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని వీరు ఉగ్రమూకలకు చేరవేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. ఈ గ్రూప్‌కు చెందిన ఇతర ఉగ్రవాద మద్దతుదారులు, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు చేసే వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.



## భారత్‌తో ఐదో టెస్టుకు
# బెన్ స్టోక్స్ దూరం

ఇంగ్లాండ్ తుది జట్టులో నాలుగు మార్పులు

ఇంగ్లాండ్, భారత్ మధ్య గురువారం (జులై 31) నుంచి ఐదో టెస్టు మొదలుకానుంది. లండన్‌లోని కెన్నింగ్ టన్ ఓవల్ మైదానం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌తోనే సిరీస్ ఫలితం తేలనుంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే. టీమ్ఇండియా మ్యాచ్‌లో గెలిస్తేనే సిరీస్‌ను 2-2తో సమం చేస్తుంది. ఈ కీలక పోరు కోసం ఇంగ్లాండ్ ఒక రోజు ముందుగానే తుది జట్టును ప్రకటించింది. కుడి భుజం గాయం కారణంగా కెప్టెన్ బెన్ స్టోక్స్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆతిథ్య జట్టుకు ఇది గట్టి దెబ్బే. ఇప్పటివరకు జరిగిన నాలుగు టెస్టుల్లో స్టోక్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేశాడు. 140 ఓవర్లు వేసి 17 వికెట్లతో సిరీస్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో ఏడు ఇన్నింగ్స్‌ల్లో 304 పరుగులు చేశాడు. డ్రాగా ముగిసిన నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 198 బంతుల్లోనే 141 పరుగులు చేశాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో స్టోక్స్ ఐదు వికెట్లు (5/72) పడగొట్టాడు. ఐదో టెస్టులో ఓలీ పోప్ ఇంగ్లాండ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మొత్తం మీద భారత్‌తో చివరి టెస్టు కోసం తుది జట్టులో ఇంగ్లాండ్ నాలుగు మార్పులు చేసింది. ఆల్‌రౌండర్ లియామ్ డాసన్, పేసర్లు జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్‌ను కూడా తుది జట్టు నుంచి తప్పించారు. జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఒవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చారు.

## టీ20ల్లో అగ్రస్థానంలోకి
# అభిషేక్ శర్మ

### టెస్టుల్లో టాప్‌లోనే బుమ్రా, జడేజా



ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్, ఓపెనర్ అభిషేక్ శర్మ అగ్రస్థానానికి దూసుకొచ్చాడు. ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగైన అభిషేక్ (829) టాప్‌లో నిలిచాడు. విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో నంబర్ వన్ ర్యాంక్ అందుకున్న మూడో భారత బ్యాటర్‌గా అభిషేక్ ఘనత సాధించాడు. ఏడాది నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్.. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. ఫలితంగా అతను ఒక స్థానం దిగజారి రెండో ప్లేస్‌కు పడిపోయాడు. ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. రిషభ్ పంత్ ఒక స్థానం మెరుగై ఏడో ర్యాంక్‌లో నిలవగా.. యశస్వి జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ప్లేస్‌లో నిలిచాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మాంచెస్టర్ టెస్టులో సెంచరీ చేసిన జడేజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి దూసుకొచ్చాడు. బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. టాప్-10లోనూ ఎలాంటి మార్పులు లేవు.

## రెండోరోజూ లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ మెరుగైన త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. సూచీలను కూడా ఎల్అండ్‌టీ ముందుండి నడిపించింది. అదే సమయంలో వడ్డీ రేట్లపై నేడు అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండడం, భారత్- అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం వంటి కారణాలతో సూచీలు ఓ మోస్తరు శ్రేణికే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 81,594.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,337.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,187.06 - 81,618.96 మధ్య కదలాడింది. చివరికి 143 పాయింట్ల లాభంతో 81,481.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 33.95 పాయింట్ల లాభంతో 24,855.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటెర్నల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## కాయిన్‌డీసీఎక్స్‌లో
## రూ.378 కోట్ల సైబర్ చోరీ

దేశీయ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజీ 'కాయిన్‌డీసీఎక్స్'లో దాదాపు రూ.378 కోట్ల చోరీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సైబర్ దాడి వెనక సంస్థకు చెందిన సొంత ఉద్యోగే ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. జులై 22న ఆ కంపెనీ ఉన్నతాధికారి హర్దీప్ సింగ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపారు. హాకర్లు తొలుత టెస్టింగ్ కోసం చిన్నపాటి లావాదేవీని నిర్వహించారు. తర్వాత ఒకేసారి 44 మిలియన్ల డాలర్ల విలువైన లావాదేవీ చేశారు. దొంగతనాన్ని ఎవరూ గుర్తించకుండా పలు వ్యాలెట్లకు ఆ కరెన్సీని పంపారు. అంతర్గత వ్యక్తుల ప్రమేయం వల్లే ఇది జరిగిందని దర్యాప్తులో గుర్తించిన అధికారులు.. ఉద్యోగి రాహుల్ అగర్వాల్‌ను అరెస్టు చేశారు. అనుమతి లేకుండా సంస్థ ల్యాప్‌టాప్ ఉపయోగించాడని, ఈ భారీ చోరీ కోసం బయటి వ్యక్తులతో పనిచేశాడని ప్రాథమికంగా వెల్లడైంది. కాయిన్‌డీసీఎక్స్‌లో ఈనెల 19న ఉదయం 4 గంటలకు సైబర్ దాడి చోటుచేసుకుంది. దీనిపై ఇదివరకే సంస్థ ప్రకటన చేసింది. వినియోగదారుల నిధులు భద్రంగా ఉన్నాయని, వీటిపై ఎటువంటి ప్రభావం పడలేదని సంస్థ సహ వ్యవస్థాపకులు సుమిత్ గుప్తా, నీరజ్ ఖండేల్‌వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రకటించారు. సైబర్ దాడి వల్ల నష్టపోయిన మొత్తాన్ని కాయిన్‌డీసీఎక్స్ భరిస్తుందని, అంతర్గత నిల్వలను ఇందుకు వినియోగిస్తుందని కంపెనీ తెలిపింది. సొమ్ము రికవరీలో సహకరించిన వారికి రాబట్టిన మొత్తంలో 25 శాతం వరకు రివార్డుగా ఇస్తామని వెల్లడించింది. గతేడాది క్రిప్టో ఎక్స్ఛేంజీ వజీర్‌ఎక్స్‌లో కూడా 230 మి.డాలర్ల సైబర్ చోరీ జరిగిన విషయం తెలిసిందే.

# 20 వేలమంది ఫ్రెషర్ల నియామకం

### లేఆఫ్‌ల వేళ ఇన్ఫీ కీలక ప్రకటన




ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది 20 వేలమంది ఫ్రెషర్లను నియమించుకుంటామని ప్రకటించింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 17 వేల మందిని నియమించుకున్నామని, మరో 20వేల మంది కాలేజీ గ్రాడ్యుయేట్లను ఈ ఏడాది నియమించుకుంటామని కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్ వెల్లడించారు. ఈ మేరకు ఓ ఆంగ్ల దినపత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐ, వేతనాల పెంపు వంటి అంశాలపైనా మాట్లాడారు. దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తామన్న టీసీఎస్ ప్రకటన వేళ ఇన్ఫీ నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్య శిక్షణ వంటి అంశాల్లో ఇన్ఫోసిస్ వ్యూహాత్మకంగా ముందుకెళుతోందని సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో ఉన్న 2.75 లక్షల మందికి ఉద్యోగులకు ఆయా విభాగాలలో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఏఐతో ఆటోమేషన్ సాధ్యమవుతుందని, అదే సమయంలో ఉన్నతస్థాయి నైపుణ్యం కలిగిన మానవవనరుల అవసరం కూడా ఉంటుందని తెలిపారు. ఇన్ఫోసిస్ దీర్ఘకాలిక అవసరాల దృష్ట్యా ఉద్యోగుల సంఖ్యను ముమ్ముందు మరింత పెంచుకుంటుందని చెప్పారు. ఏఐ ఆధారిత ఆటోమేషన్ వల్ల సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విషయంలో 5 నుంచి 15 శాతం మేర ఉత్పాదకత పెరుగుతోందని సలీల్ పేర్కొన్నారు. నిపుణుల పర్యవేక్షణలో చేపట్టిన ఆటోమేషన్ కారణంగా తమ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్ ఇన్ఫోసిస్ ఫినాకిల్ 20 శాతం అదనపు ఉత్పాదకత సాధించినట్టు పేర్కొన్నారు. కాబట్టి ఏఐకి నైపుణ్యం కలిగిన మానవ వనరులు తోడైతే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. వేతన పెంపు గురించిన ప్రశ్నకు.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యిందని, తదుపరి పెంపు గురించి సరైన సమయంలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# అందుబాటులోకి ఐటీఆర్ 3
## ఎవరు దాఖలు చేయాలి?




ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్, వ్యాపారం, అన్‌లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు వంటి ఆదాయాలు ఉన్నవారు ఆన్‌లైన్‌లో రిట ర్నులు దాఖలు చేసేందుకు వీలుగా ఐటీఆర్-3ని ఆదాయపు పన్ను విభాగం అందుబాటులోకి తెచ్చింది. ఈమేరకు బుధవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆదాయపు పన్ను శాఖ ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో దీని సాయంతో రిటర్నులు దాఖలు చేసేందుకు వీలవుతుందని తెలిపింది. ఇప్పటికే ఐటీఆర్ 1, 2, 4 అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. వ్యాపారం, వృత్తి ద్వారా ఆదాయం, ఏదైనా కంపెనీలో భాగస్వామిగా ఉండడం, విదేశీ ఆస్తుల నుంచి మూలధన లాభాలు పొందడం, అద్దె ద్వారా వచ్చే ఆదాయం, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ వంటి అన్‌లిస్టెడ్ షేర్లలో పెట్టుబడులు పెట్టినవారు ఐటీఆర్- 3 దాఖలు చేయాల్సి ఉంటుంది. వేతనం, అద్దె, మూలధన లాభాలు, విదేశీ ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం రూ.50 లక్షలు దాటితే ఈ ఫారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. సింపుల్‌గా చెప్పాలంటే ఐటీఆర్ 1, 2, 4 సెట్ కానివారు ఐటీఆర్-3ని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నమాట. ఈసారి ఐటీఆర్ ఫైలింగ్‌కు సెప్టెంబర్ 15 వరకు ఆదాయపు పన్ను విభాగం గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఫైలింగ్ ప్రక్రియ మొదలైంది. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వీలైనంత తొందరగా రిటర్నులు దాఖలు చేయండి. వెరిఫికేషన్‌కు కావాల్సినంత సమయం దొరుకుతుంది. ఏవైనా పొరపాట్లు ఉన్నా సరిచేయొచ్చు. జులై 29 నాటికి 2.10 కోట్ల రిటర్నులు దాఖలు కాగా.. 2.03 కోట్ల రిటర్నులు వెరిఫై అయినట్లు ఆదాయ పన్ను విభాగం తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 1.13 కోట్ల రిటర్నులను ప్రాసెస్ చేసినట్లు తెలిపింది.



## పెళ్లికి పర్సనల్ లోన్..
# మంచి నిర్ణయమేనా?

పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. వివాహం అనేది ప్రతిఒక్కరి జీవితంలో ఓ మధురమైన ఘట్టం. ఆ క్షణాలు కాబోయే వధూవరులతో పాటు వేడుకకు వచ్చిన అతిథులకూ కలకాలం గుర్తుండిపోవాల నుకుంటారు. ఇందుకోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడట్లేదు. డెస్టినేషన్ వెడ్డింగ్స్, థీమ్స్, గిఫ్ట్స్ ఇలా ఎన్నో ఆడంబరాలతో వైభవంగా వివాహ వేడుక చేసుకుంటున్నారు. ఈ ఖర్చులకు చాలామంది రుణాల మీద ఆధారపడటం సహజమే. అందుకే.. వివాహ ఖర్చులకు కూడా కొన్ని బ్యాంకులు రుణాలిస్తున్నాయి. మరి పెళ్లి కోసం పర్సనల్ లోన్ తీసుకోవడం సరైందేనా? దానివల్ల ప్రయోజనాలు.. ఇబ్బందులేంటీ? వివాహ వేడుక కోసం తీసుకునే రుణాలు కూడా వ్యక్తిగత రుణం కిందకే వస్తాయి. బ్యాంక్‌లో ఖాతా, క్రెడిట్ కార్డు వినియోగం, ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యం వంటి అంశాల ఆధారంగా బ్యాంకులు రుణ మొత్తాన్ని మంజూరుచేస్తాయి. వడ్డీ రేటు కూడా వీటిపైనే ఆధారపడి ఉంటుంది. ఈ రుణాన్ని ఎలా ఖర్చు చేస్తారన్న దానిపై ఎలాంటి పరిమితీ లేదు.

### సౌలభ్యాలివే..

- వివాహ ఏర్పాట్లకు సిద్ధమవుతున్న వారు వ్యక్తిగత రుణాన్ని సులభంగా పొందొచ్చు. తక్కువ పత్రాలతో కేవలం 24-72 గంటల్లోనే నిధులు మన ఖాతాల్లో చేరుతాయి.
- రుణం పొందటానికి ఆస్తి, బంగారం వంటివి బ్యాంకు వద్ద తనఖా ఉంచాల్సిన అవసరం లేదు. ఆదాయం, క్రెడిట్ స్కోరు ఆధారంగా రుణ మొత్తాన్ని నిర్ణయిస్తారు.
- మీరు తిరిగి చెల్లించే సామర్థ్యం , ఆర్థిక సౌలభ్యాన్ని బట్టి రుణం తీర్చడానికి కాల వ్యవధిని ఎంచుకోవచ్చు. సాధారణంగా 12 నుంచి 60 నెలల వరకు గడువు ఉంటుంది.
- దీర్ఘకాలిక పొదుపు, పెట్టబడుల కోసం పక్కన పెట్టిన నిధులను ఖాళీ చేయకుండా ఈ రుణాలతో నగదు అవసరాలు తీర్చుకోవచ్చు.

### ఇవి మర్చిపోవద్దు..

- అయితే, ఇలాంటి రుణాలతో అవసరాలు తీరుతున్నప్పటికీ.. వీటివల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.
- వివాహ వేడుక ఒక వారంలో పూర్తయినప్పటికీ.. దానికోసం తీసుకున్న రుణం కారణంగా నెలలతరబడి మీరు ఈఎంఐలు కట్టాల్సి ఉంటుంది. అనవసర ఖర్చులకు పోయి ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చుకోవడం అవసరమా అనే విషయాన్ని పునరాలోచించుకోవాలి.
- సాధారణంగా ఇతర రుణాలతో పోలిస్తే పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. క్రెడిట్ స్కోరు బట్టి పలు బ్యాంకులు 10 శాతం నుంచి 24శాతం వడ్డీతో రుణాలు మంజూరుచేస్తున్నాయి. ఇంత ఎక్కువ వడ్డీతో తిరిగి చెల్లించే మొత్తం భారీగా ఉండే అవకాశం ఉంటుంది.
- ఒక్కోసారి ఈఎంఐ చెల్లించడం ఆలస్యమైతే అది మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్తులో రుణాలు తీసుకునేందుకు అవకాశాలు సన్నగిల్లుతాయి.
- సులభంగా రుణం దొరుకుతుందన్న కారణంతో మన బడ్జెట్‌కు మించి ఖర్చు చేసే అవకాశం ఉంది. అప్పుడు పెళ్లి తర్వాత ఆర్థికపరమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుంది.
- రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అందుబాటులో ఉన్న అన్ని రుణ సంస్థలు ఇచ్చే వడ్డీ రేట్లను సరిపోల్చుకోవాలి.

రాజముద్ర
www.rajamudranews.com
తెలుగు దిన పత్రిక

# 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్'..

## మేఘాలయ హత్య కేసుపై సినిమా



ఇందౌర్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ 'హనీమూన్ హత్య ' కేసు త్వరలో వెండితెరపై సినిమాగా రానుంది. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ దీన్ని తెరకెక్కించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు మృతుడు రాజా రఘువంశీ కుటుంబసభ్యులు కూడా సమ్మతి తెలిపారు. 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో ఈ చిత్రాన్ని తీసుకురానున్నారు. "ఈ హత్య కేసుపై సినిమా తీసేందుకు మేం అంగీకరించాం. మా సోదరుడి మృతిని వెండి తెర పైకి తీసుకొస్తేనే.. ఎవరిది తప్పు..? ఎవరిది ఒప్పు? అనేది ప్రజలు తెలుసుకుంటారు అని మేం విశ్వసిస్తున్నాం" అని మృతుడు రాజా రఘువంశీ సోదరుడు సచిన్ మీడియాకు తెలిపారు. ఈసందర్భంగా దర్శకుడు నింబావత్ మాట్లాడుతూ.. "భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు ఆగాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యాం. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. 80శాతం చిత్రాన్ని ఇందౌర్‌లో, 20శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తాం" అని తెలిపారు. అయితే, ఈ చిత్రంలో నటించే నటీనటుల వివరాలను ఆయన వెల్లడించలేదు. ఎస్పీ నింబావత్ గతంలో పలు హిందీ సినిమాలకు ప్రొడ్యూసర్, రచయితగా వ్యవహరించారు. 2018లో కబడ్డీ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇదిలాఉండగా.. ఈ హనీమూన్ హత్య కేసుపై బాలీవుడ్ స్టార్ నటుడు అమీర్‌ఖాన్ సినిమాను తీయనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. ఆయన వాటిని ఖండించారు.

**కేసు ఉదంతం ఇదే..**


మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత వీరు కన్పించకుండా పోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి జూన్ 7న ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహా, మరో ఇద్దరు నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

### లాంగ్ గ్యాప్ తరువాత

# తెలుగులో సమంత



సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు.



# మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నేడు కింగ్‌డమ్ విడుదల




విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# 'హిట్ అండ్ రన్' కేసు..

## నటి నందినీ కశ్యప్ అరెస్టు



హిట్ అండ్ రన్ కేసులో నటి నందినీ కశ్యప్‌ను గువాహటి పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు డీసీపీ (ట్రాఫిక్) జయంత సారథి తెలిపినట్టు జాతీయా మీడియాలో వార్తలొచ్చాయి. తన కారుతో ఓ స్టూడెంట్‌ను ఢీ కొట్టి, అక్కడి నుంచి పారిపోయారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు నటిపై పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. చికిత్స పొందుతూ విద్యార్థి మంగళవారం రాత్రి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిని కారు ఈ నెల 25న తెల్లవారుజామున 3 గంటలకు దఖింగావ్‌లో విద్యార్థి సమియుల్ హక్‌ను ఢీ కొట్టింది. ఆ సమయంలో కారును నందినే డ్రైవ్ చేసింది. ప్రమాదంలో సమియుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న కొందరు నటి కారును ఆపేందుకు ప్రయత్నించినా ఆమె ఆపలేదు. చివరకు కహిలిపారాలోని ఓ అపార్ట్‌మెంట్ వద్ద కారును గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నందిని కారును సీజ్ చేశారు. ఆమెను విచారించగా తన ప్రమేయం లేదని పోలీసులకు చెప్పినట్టు సమాచారం.



# కొందరు నన్ను టార్గెట్ చేసి వీడియోలు సృష్టిస్తున్నారు..

### - అనసూయ పోస్ట్

అనసూయ జబర్దస్త్ షో ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లోనూ నటించింది. రంగస్థలం, పుష్ప వంటి సినిమాల్లో నటించగా.. బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. దీంతో ఒక్కసారిగా అనసూయ రేంజ్ మారి పోయింది. ఇక బుల్లితెరకు దూరం అయిన అనసూయ వరుస చిత్రాల్లో నటిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా, అనసూయ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ కీలక నోట్ విడుదల చేసింది. తనపై కొందరు తప్పుడు వీడియోలను సృష్టించి నెట్టింట వైరల్ చేస్తున్నారని అలా చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చింది. "నా జీవితాన్ని నాకు నచ్చిన విధంగా గడిపినా విమర్శలు చేస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా ఛానెల్‌లు నన్ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని మరీ వీడియోలు సృష్టిస్తున్నారు. వారు ఎవరో నాకు తెలియదు.. నేను వాళ్లకు తెలియదు.. అయినప్పటికీ వారు నా వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుంటున్నారు. అవును నేను ఓ స్త్రీని, భార్యను తల్లిని. అయినా నాకు నచ్చిన దుస్తులు ధరిస్తున్నాను. తల్లి అయితే గ్లామరస్‌గా ఉండకూడదని లేదు కదా. నా కుటుంబం, నా భర్త, పిల్లలు నాకు సపోర్ట్‌గా ఉంటారు. కొందరు దాన్ని సహించలేకపోతున్నారు. నా పిల్లలు నమ్మకంగా, దయగా, గౌరవంగా ఉంటారు. పట్టుదలగా ఉండడం అంటే అగౌరవంగా ఉండడం కాదు. నాకు నచ్చిన విధంగా దుస్తులు ధరించడం నా విలువలను కోల్పోవడం కాదు. నన్ను అనుసరించమని నేను ఎవరినీ అడగడం లేదు. మీరు మీకు నచ్చినట్లు జీవించాలని ఎలా కోరుకుంటున్నారో నేను కూడా అలాగే అనుకుంటున్నాను. నేను స్వేచ్ఛగా ఉండాలని కోరుకుంటున్నాను. దానికి భంగం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదు. మీ ప్రవర్తన బట్టి నేను మిమ్మల్ని అంచనా వేయను. మీరు కూడా ఇతరుల జీవనశైలి విషయంలో అదే మర్యాదను అందిస్తారని నేను ఆశిస్తున్నా. నేను ఎల్లప్పుడూ ఇతరుల పట్ల గౌరవాన్ని కొనసాగిస్తూనే, గర్వంగా, ప్రేమగా క్షమాపణ లేకుండా ఉంటాను" అని రాసుకొచ్చింది.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com